## పేదలకు మంచి వైద్య సేవలు అందించాలి -ఎమ్మెల్యే



**కందుకూరు శిఖర జనసాక్షి:** కందుకూరు పట్టణంలో హెచ్‌డిఎఫ్ బ్యాంకు సమీ పంలో తులసి దంత వైద్యశాల,కోవూరు రోడ్డులో ప్రణవి చిన్నపిల్లల,కంటి హాస్పిటల్ ఇటీవల ప్రారంభోత్సవం జరుపుకున్నాయి. నిర్వాహకుల ఆహ్వానంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాస్పిటల్స్‌కు వెళ్లి డెంటల్ డాక్టర్ ఆత్మకూరి మధుసూదన రాజు,ప్రణవి హాస్పిటల్ డాక్టర్లు కే.నవీన్‌కుమార్,నల్లూరి ప్రశాంతిలకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ముఖ్యంగా పేదలకు మంచి వైద్య సేవలు అందించాలని సూచిం చారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు బెజవాడ ప్రసాద్,చుండూరి శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్‌తో ఎమ్మెల్యే భేటీ



**కందుకూరు శిఖర జనసాక్షి:** రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కందుకూరు ఎ మ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం విజయవాడలోని ఉండవల్లిలో భేటీ అయ్యారు.కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,ఇతర కార్యక్రమాల గురించి లోకేష్‌కి నాగేశ్వరరావు వివరిం చారు.అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తుండడంపట్ల కృతజ్ఞత లు తెలిపారు.ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల గురించి ప్రస్తావించిన నాగేశ్వరరావు... వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 156 మందికి ఉచిత వైద్య పరీక్షలు



**గుడ్లూరు శిఖర జనసాక్షి:** మండలంలోని పూరేటిపల్లి గ్రామంలో నా రాయణ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 156 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఉమ్మనేని సుబ్బా రావు ప్రారంభించారు.ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబి రం గురించి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలను అందిస్తున్న నారాయణ మెడికల్ వైద్య శాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.నారాయ ణ వైద్యశాలకు చెందిన డాక్టర్లు శివ ప్రియ,నాగ సుప్రీత్,యామిని, హర్షిత,రాఘవేంద్రరావు,ఆదిశేషయ్యలు 156 మందికి వివిధ రకాల వై ద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ నారాయణ వైద్యశాలకు రిఫర్ చేశారు.కార్యక్రమంలో నారాయణ వైద్య సిబ్బంది విజయలక్ష్మి,లత,భార్గవి,మస్తానమ్మలు పాల్గొన్నారు.



# వైభవంగా కోదండ రాముని చక్రస్నానం



**కందుకూరు శిఖర జనసాక్షి:** కందుకూరు పెద్ద బజార్ శ్రీ కోద ండ రామాలయంలో బ్రహ్మోత్సవా లు సోమవారం ఎంతో వైభవంగా చక్రస్థానం నిర్వహించారు.టీటీడీ వేద పండితులు శ్రీమాన్ గుడి వర్తి వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆ లయ అర్చకులు అనిల్ స్వామి,ప వన్ స్వామి ఎంతో వైభవంగా భక్తు ల మధ్య చక్రస్థానం ఎంతో వైభవ ంగానిర్వహించారు.అంతకుముందు శ్రీ కోదండ రామస్వామి వారికి అభి షేకం నిర్వహించారు.ఈకార్యక్ర మానికి కొనిజేటి రవికుమార్, అని ల్ కుమార్ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలోఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకటసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీ ను, వైఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు,కోశాధికారి అప్పు ల మధు,కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తుల అనుభవాలు

**కందుకూరు శిఖర జనసాక్షి:** మొగలిచెర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి పరమ భక్తుడు శ్రీ స్వామి వారి మందిరంలో మొదట దత్త దీక్ష తీసుకున్న అతి కొద్దిమందిలో మల్లిఖార్జున కూడాఒకరు. క్రమం తప్పకుండా స్వామి వారిని సేవిం చుకునే వారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా దత్త దీక్ష స్వీ కరించిఆ నలభై రోజులపాటూ శ్రీ స్వామివారి మందిరం వద్ద నిష్ఠతో దీక్ష కొనసాగించడం మల్లిఖార్జున అలవాటు.ప్రతి క్షణం శ్రీ స్వామి వారి సేవలోనే కాలం గడుపుతూ వుండేవారు. దీక్షలో ఉన్న ఇతర స్వాములకు కంకణాలు కడుతూ నో.. వాళ్ళ కంఠంలో చిక్కుపడిన దీక్ష మాలలు సరిచేస్తూనో..సాయ ంత్రం భజనకు కావాల్సిన సరం జామా సర్దుతూనో దీక్ష ముగింపు ముందు కశాలు స్వాములకు నెత్తి న పెడుతూనో..స్వామీ వారి అభి షేక సమయంలో ఇతర స్వాము లకు సహాయం చేస్తూనో.. స్వామీ



వారి సమాధికి అద్దే గంధం కలు పుతూనో...నిరంతరం ఆ స్వామీ సేవలోనే గడుపుతూ ఏ మాత్రం అహంకారం లేని భక్తుడు సౌమ్యు డు..మితభాషి..ఎవ్వరి విషయం లోనూ అనవసరపు జోక్యం చేసుకోడు. కొద్దికాలం క్రిందట ఆ మల్లిఖార్జునకు మోటార్ సైకిల్‌పై వెళుతుంటే ప్రమాదం సంభ వించింది..ప్రారబ్ధాన్ని ఎవ్వరూ తప్పించుకోలేరు.ఆసమయంలో అతనిని చూసిన వాళ్ళు జీవించ డం కష్టం అని తేల్చేశారు.హాస్పి టల్‌లో చేర్పించారు.ప్రాణాపాయ ంలేదన్నారు కానీ, మామూలు మనిషి కావడానికి సంశయం వెలిబుచ్చారు.మాట కూడా లేదు. ఆర్థికంగా కూడా చాలా ఖర్చు అ యింది. నిత్యమూ శ్రీ స్వామిని నమ్ముకొని ఉన్న మల్లిఖార్జునను ఇక ఆదిగ ంబర అవధూత దత్తా త్రేయుడే కాపాడాలి..అంతకంటే మార్గం లేదని ఇంట్లో వాళ్ళు ఒక నిశ్చయానికి వచ్చేసారు.అతని భా ర్యా,తల్లీ ఇద్దరూ చెరోవైపు పట్టు కుని స్వామి వారి మందిరానికి తీసుకొని వచ్చారు.ఆ దత్తాత్రేయు డి వద్ద నిలబెట్టారు.ఆ కుటుంబా నికి స్వామి వారి మీద ఉన్న అచంచల భక్తీ విశ్వాసాలో, భకు డి పట్ల ఆ దత్తాత్రేయ స్వామికి ఉ న్న అవ్యాజ కరుణో. ఏదైతేనేం.. తల్లి, భార్యా పట్టుకుంటే కానీ అ డుగు వేయలేకపోయిన మల్లిఖా ర్జున..అందరి అంచనాలను తల క్రిందులు చేస్తూ..క్రమంగా కో లుకున్నాడు..నెమ్మదిగా నడవసా గాడు. కొద్దిరోజుల్లోనే మళ్లీ మా మూలు మనిషిలా మారి..తన పనులు తానే చేసుకోసాగాడు. మళ్ళీ దత్త దీక్షల నాటికి మల్లి ఖార్జున ఎప్పటి లాగే పూర్తి స్వస్థ తతో ఆలయానికి వచ్చి,41 రోజు ల మండల దీక్ష తీసుకున్నాడు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆ సంవ త్సరం దీక్ష పూర్తి చేసాడు.ఈ సం ఘటన జరిగి దాదాపు రెండేళ్లు అవుతోంది.ఈ సంవత్సరం కూడా మల్లిఖార్జున దత్తదీక్ష స్వీకరించి, శ్రీ స్వామివారి సన్నిధిలో వున్నా రు. కష్టాలు ప్రతి మనిషికీ వస్తా యి.ఆ దత్తుడి మీద విశ్వాసం ఉంచి,తన కర్తవ్యంతను చేస్తే,ఆ దత్తాత్రేయుడే సహస్ర బాహువు లతో కాపాడతాడు.

సర్వం.. దత్తకృప.

శ్రీ దత్తాత్రేయ స్వామివారి మంది రం వద్ద ఏర్పాట్లు కోసం సంప్ర దించవలసిన మొబైల్ నెంబర్: పవని కృష్ణ కిరీటి: 72078 75 712,(పవని నాగేంద్ర ప్రసాద్. శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం.. మొగిలిచర్ల గ్రామం.లింగసముద్ర ం మండలం.ప్రకాశం జిల్లా..పిన్ : 523114..సెల్: 99089 73 699-94402 66380).

# కొత్తూరి సుధాకర్‌ను పరామర్శించిన శివరాం



**కందుకూరు శిఖర జనసాక్షి:** కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఒంగోలు నగరంలోని సంఘమిత్ర హాస్పటల్‌లో గుండెకు స్టంట్ వేయించుకొని కందుకూరు పట్టణంలోని వాసవి నగర్‌లో గల ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న కందు కూరు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం సుధకార్ ఇంటికి వెళ్లి పరా మర్శించారు.డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు మందులు మింగుతూ ఆరో గ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.శివరాం వెంట కందు కూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటే శ్వర్లు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముక్కాల మయూరినాథ్,నెల్లూరు పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచి పాతల మోషే, కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటి మీడియా కో-ఆర్డినేటర్ దివి శ్రీధర్‌బాబు,కందుకూరు నియోజకవర్గం ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్‌చంద్ర తదితరులు ఉన్నారు.

## జిరామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని జరుగుతున్న పాదయాత్రను విజయవంతం చేయండి

**కందుకూరు శిఖర జనసాక్షి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు కోరారు. స్థానిక సీపీఐ కా ర్యాలయంలో పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనటువంటి విబీజీ రామ్ జీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆ యన అన్నారు.గ్రామాల్లో పనులు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అధి కారాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలి పారు.గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేది అని నేడు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేసే ప్రమాదం ఉందని ఆయన తెలి



పారు.అలాంటి పథకాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.12వ తేదీ బండ్లపల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభను కార్మికులు కర్షకులు శ్రామికులు ప్రజలు వేలాదిమందిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్,బొజ్జ చంద్రమోహన్,ఉప్పుటూరి మాధవరావు,నీలిశెట్టి నర్సయ్య,లక్ష్మీనారా యణ,బొల్లోజుల బాల బ్రహ్మచారి,పెయింట్ వర్కర్స్ యూనియన్ నా యకులు జమ్మలమడుగురవి,కంకనాల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1 BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail:yaramala786@gmail.com